# చెక్ డ్యామ్ నీటిలో మునిగిన అమ్మాయిని కాపాడిన క్యూ ఆర్టి సిబ్బంది





**తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన క్యూ ఆర్టి**

**అభినంధించిన జిల్లా ఎస్పీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి**

**పాపన్నపేట, మే 18 సిరి న్యూస్**

మెదక్ జిల్లాలో 2024 జులై 24న నాలుగు క్యూ అర్టి పార్టీలను జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఇటీవల ఏడుపాయల మంజీరా నది చేక్ డ్యామ్ లో స్నానం చేయడానికి వెళ్లి సూదురా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నీటి లోతు తెలియక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారు.దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రతి ఆదివారం,రద్దీగా ఉండే రోజులలో క్యూ ఆర్ టి పార్టీలను ఏడుపాయలలో విధులు నిర్వహించేలా తగిన సిబ్బందిని పంపిస్తున్నారు ఇందులో భాగంగా ఆదివారం నాడు ఏడుపాయల లో ఒక క్యూ ఆర్ టి పార్టీని విధులు నిర్వహించారు ఆదివారం ఉదయం 11.00 గంటల సమయంలో ఏడుపాయల శ్రీ వనదుర్గాభవానిమాత ఆల యం దగ్గర గల చెక్ డ్యామ్ లో భక్తులు స్నానాలు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఒక అమ్మాయి నీటిలో జారీ పడి మునిగింది. అది గమనించిన క్యూఅర్టి, కానిస్టేబుల్ యాదగిరి రాజేందర్ లు డ్యామ్ లోకి వెళ్లి ఆ అమ్మాయిని బయటకు తీసుకువచ్చి ప్రాణాలు కాపాడారు ఆ అమ్మాయి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. మధ్యాహ్నం 2.30 సమయంలో ఎడుపాయల దుర్గామాత ఆలయం ఆవరణలో ఒక 4 సం॥ బాబు తప్పిపోయి అటు ఇటు తిరుగుతుండగా అది గమనించిన క్యూఆర్టిపార్టీ ఆ అబ్బాయిని దగ్గరికి తీసుకొని వల్ల తల్లితండ్రుల వివరాలు తెలుసుకొని వారికి క్షేమంగా అప్పగించారు ఆఅబ్బాయి పేరు లలిత్ గౌడ్ తం॥ నరేష్ గౌడ్ కామారెడ్డి జిల్లా చింతనపల్లి ఆ అబ్బాయి తల్లిదండ్రులు ఆ క్యూ ఆర్ టి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఏ ఆర్ ఎస్ ఐ శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్ లు యాదగిరి రాజేందర్ లను అభినందించారు.

# ప్రముఖులకు శ్రీ గురు పీఠం ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత







**శివంపేట్ మే 18 (సిరి న్యూస్ )**

కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు వివేక్ , మా జీ ఉపసభావతి పద్మా దేవేందర్ రెడ్డి , మాజీ అటవి శాఖ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ని, మాజీ శాసనసభ్యులు ఏనుగు రెవెన్యూ రవీందర్ రెడ్డి , తాజామాజి మున్సిపల్ చైర్మన్ కొంపల్లి శ్రీశైలం యాదవ్ , రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్య క్షులు కల్లూరి హనుమంతరావు , ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపార వేత్త, శ్రీ శ్రీనివాస్ గౌడ్ మీనాక్షి సిమెంట్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త, శంకరంపేట జడ్పిటిసి, తదితరులను కలిసి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ , ట్రస్టు సభ్యులు బీఆర్ఎస్.శివంపేట మండలఅధ్యక్షులు రాజా రమణ గౌడ్ , తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ,గౌర్రె వెంకట్ రెడ్డి మాజీ ఆత్మ కమిటీ కమిటీ చైర్మన్, జూన్ 5నజరిగే శ్రీ దత్తాత్రేయ మహాద స్వామి, షిరిఢి సాయిబాబా ప్రాణ ప్రతిష్ట పూజ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి..

## వైద్య సిబ్బందితో కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం, మే 18 సిరి న్యూస్ :**



వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఇవాళ మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వార్డులు, ప్రసూతి విభాగం, మందుల స్టాక్ వంటివి పరిశీలించారు. ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టీ తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులలోని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ మదన్‌మోహన్, సిబ్బంది గౌరి ప్రియాంక, ప్రవీణ పాల్గొన్నారు.

# పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!

**శివంపేట్ మే 18 ( సిరి న్యూస్)**



శివ్వంపేట గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులు రాజీపేట వెంకటేశ్వర్ దంపతుల పెళ్లిరోజు వేడుకను పురస్కరించుకొని, నర్సాపూర్ ఎమ్మెల్యేసునీత లక్ష్మారెడ్డి మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్త శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డివెంకటేశ్వర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలపై ప్రశంసలు కురిపించారు ఈ సన్మాన కార్యక్రమంలో తాజా మాజీ జిల్లా జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, శివంపేట్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణా గౌడ్, మండల కోఆప్షన్ నెంబర్ లా యక్ , శివంపేట్ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లక్ష్మీ నర సయ్య, కోచగౌడ్ సిలువేరి ఆంజనేయులు రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు

# కొప్పోల్ ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**పెద్ద శంకరంపేట, మే 18, (సిరి న్యూస్):**

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో వ్రతాలు నిర్వహించగా 108 జంటలు ఈ సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో భక్తులు మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు పద్మ బాపిరాజు, కొత్త పేట రాజులు, సీతారామారావు, సతీష్ గౌడ్, వై రమేష్ గుప్తా, తదితరులు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

